

బుధవారం 7 జనవరి 2026 పేజీలు 8

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట


# మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్





**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల ప్రకారం మున్సిపాలిటీఎన్నికల నిర్వహణనుపూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు చేయాలనిజిల్లా కలెక్టర్‌బి.చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల పై మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికలపై సంసిద్ధత సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఓటరుజాబితాపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, ఇందుకుగాను వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటరుజాబితాను పునఃపరిశీలనచేసి పారదర్శక జాబితాను రూపొందిం చాలని ఆదేశించారు. ఓటరు జాబితాను ఈనెల 8న వెరిఫికేషన్ సమర్పించా లన్నారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్తు, దివ్యంగ ఓటర్లు ఓటు వేసేందుకు ర్యాంపులు, వీల్‌చైర్ వంటి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో కమిషనర్లు మాస్టర్ ట్రైనర్లను గుర్తించి సిబ్బంది శిక్షణ పొందే ఏర్పాటుచేయాలని , బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ మెటీ రియల్ తదితర అన్ని అంశాలను పరిశీలించాలని చెప్పారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు సయ్యద్ ముసాబ్ అహ్మద్, మల్లేశం, శ్రీనివాస్, రామదుర్గారెడ్డి, సుదర్శన్, దండు శ్రీనివాస్, ఎన్నికల విభాగం డిటి విజయ్,హాజరయ్యారు.

# గుట్ట డిపోకు ఎక్కువ ఎలక్ట్రికల్ బస్సులను కేటాయించాలి

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః** మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి మంచి డిమాండ్ వచ్చిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య మంగళవారం రోజు అసెంబ్లీ లో మాట్లాడారు.గ్రామాల్లో సరిపోను బస్సులను ఏర్పటు చేయాలన్నారు,ఉమ్మడి జిల్లాలోని యాదగిరిగుట్ట పెద్ద డిపో కావున ఎక్కువ ఎలక్ట్రికల్ బస్సులను కేటాయించాలని కోరారు. గ్రామాల్లో పాంశా లలకు సెలవులు వచ్చిన సమయంలో బస్సులు నడవటం లేదు, పాఠశాలకు సెలవులు ఉన్నప్పుడు కూడా ఆర్టీసీ బస్సులను నడపాలని కోరారు. మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలకు ఏర్పాటు చేయడం వల్ల,ఆర్టీసీ కి మంచి డిమాండ్ (మొదటిపేజీ తరువాయి)

# రైతులకు యూరియా కొరత లేదు

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** యూరియా సరఫరా పంటల సాగు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ సమీపంలో ఉన్న తుంగపహాడ్ మార్కెట్ వేర్ హౌసింగ్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ యూరియా నిల్వలు, సరఫరా, రవాణా, లారీల ఏర్పాటు, సమస్యలను మార్క్ ఫెడ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ లో ఉన్న ఎరువుల దుకాణం లో ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఎరువుల విక్రయాలు ఆన్లైన్లో ఏ విధంగా చేస్తున్నారో డీలర్, రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ ఏ మండలంలోని రైతులకు ఆ మండలంలోనే ఎరువులు సరఫరా చేయాలని, ఆన్లైన్లో స్టాక్ చూపించిన 10, 20 నిమిషాల్లోనే యూరియా స్టాక్ అయిపోతున్నదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ తో రబీ వ్యవసాయ ప్రణాళిక పై సమీక్షంచారు. కాగా ఈ రబికి సంబంధించి జిల్లాలో 6,57,000 ఎకరాలు సాగు విస్తీర్ణం కానుందని, ప్రత్యేకించి రబీలో 74,000 మెట్రిక్ టన్నుల యూరియా (మొదటిపేజీ తరువాయి)

# ప్రజా పోరాటాలతోనే పార్టీ బలోపేతం

## ప్రజలకు రాజకీయ చైతన్యం కల్పించాలి

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః**

ప్రజా పోరాటాతోనే పార్టీ బలోపేతం అవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏం ఎస్ గార్డెన్ లో సిపిఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని, ముఖ్యంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించాలని కోరారు. దోపిడికి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు జరుపుతున్న సిపిఎం పార్టీ అని అన్నారు. ఎవరు ఏమనుకున్నా పేద ప్రజల కోసం పనిచేసే పార్టీ ఏకైక పార్టీ ఎర్రజెండా అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా ఉద్యమాలు నడిపించే నాయకులకు ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని చెప్పారు. గత సర్పంచ్ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఏకమై కమ్యూనిస్టు నాయకులను ఓడించారని చూసిన ప్రజల అండతో అనేకచోట్ల గెలిచారని గుర్తు చేశారు. డబ్బు, మద్యంతో మభ్యపెట్టిన నిజమైన ప్రజా నాయకులకు గెలిపించారని చెప్పారు. పదవులు ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో పేదవారికి అన్యాయం చేసే విధంగా విధానాలు తీసుకొస్తున్నారని వీటిని తిప్పుకొట్టేందుకు ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ విధానాలతో దేశాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు చెందాల్సిన సంపద బడా బాబులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. వాటిని కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా బలమైన పోరాటాలు చేయాలన్నారు. ఉద్యమాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు నిలవాలన్నారు. ప్రపం చంలో కమ్యూనిజన్నీ అంతం చేసేందుకు అమెరికా కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు.. ప్రపంచంలో తమ పెత్తనం చెలాయించేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నాడని చెప్పారు. అందులో భాగంగా వెనిజులా అధ్యక్షులు మదురో దం పతులను అమెరికాసామ్రాజ్యవాదం అరెస్ట్‌చేసిందని అవేదనవ్యక్తం చేశారు. అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమలను తిప్పికొట్టాలన్నారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అప్పులు చేసి దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు బలమైన ప్రజా పోరాటాలు చేయాలన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ అధినేత అసెంబ్లీలో ఉండకపోవడం సరినది కాదన్నారు. ప్రభుత్వము ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఉద్యమాలు జరపాల్సిన బాధ్యత ప్రతిక్షలకు ఉందన్నారు. దేశంలో భూతులు తిట్టుకోవడంలో రాష్ట్రశీ నంబర్ వన్ గా ఉందన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి బూతులు తిట్టుకుంటూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కవిత బిఆర్ఎస్ ను విడిపోయి గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాల పై ఆరోపణలు చేస్తుందని చెప్పారు. భవిష్యత్ దేశానికి కమ్యూనిస్టులు అవ సర మన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూనల్గొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న సమస్యల (మొదటిపేజీ తరువాయి)

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** రానున్న మున్సిపల్ ఎన్నికలకు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి మహేందర్రెడ్డి పిలుపు ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించినటువంటి కీలకమైన సమావేశం యాదగిరిగుట్ట పట్టణంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. మున్సిపాలిటీలో 12 వార్డులకు 12 వార్డులు బిఆర్ఎస్ కార్యకర్తలు విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. ఇందుకు ప్రతి వారులో బీఆర్ఎస్ తరపున పోటీ చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఖచ్చితంగా 12 వార్డుల్లో టిఆర్ఎస్ కార్యకర్తలు విజయం సాధించి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్ పదవిని టిఆర్ఎస్ గెలుచుకోవాలని ఆమె సూచించారు. ఇందుకోసం నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుండే కష్టపడాలని సూచించారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్ పీఠంపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆమె విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఇందుకోసం ఇప్పటినుండి మున్సిపాలిటీలోని అన్ని వర్గాల వారిని కలుపుకొని పోతూ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీతో పాటు ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు మున్సిపాలిటీలో కూడా టిఆర్ఎస్ పెద్ద ఎత్తున విజయం సాధిస్తుందని ఆమె అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని మున్సిపాలిటీలో టిఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని ఆమె దిమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు,కార్యకర్తలకు ఆమెకి సూచనలు చేశారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షలు కర్రే వెంకటయ్య, యాదగిరిగుట్ట పట్టణ టిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బాబుపేట సర్పంచ్ కొడే మహేందర్, మిట్ట వెంకటయ్య, ఆవుల సాయి, స్వాతి, నాయకులు,పాల్గొన్నారు.

# దత్తత విద్యార్థికి ఇంటి పట్టాను అందజేసిన కలెక్టర్

## -ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



**సంస్థాన్ నారాయణపురం, మేజర్ న్యూస్ :** దత్తవిద్యార్థి భరత్చంద్ర కుటుంబానికి 200 గజాల ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తూ ఇంటి పట్టాను యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు మంగళవారం అందజేశారు. సంస్థాన్ నారాయణపురం మండలం శేరిగూడెం గ్రామానికి చెందిన దత్త విద్యార్థి భరత్ చంద్ర చారి కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే భరత్ చంద్ర ఆరోగ్య వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సంక్రాంతి పండగ అనంతరం మంచి రోజు చూసి ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేద్దామని భరత్ చంద్ర చారి కుటుంబానికి కలెక్టర్ భరోసానిచ్చారు. అనంతరం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆస్పత్రి మొత్తం తిరిగి చూస్తూ గదిలో చెత్త ఉండడానికి గమనించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. మంగళవారం ఆశా డే కావటంతో అప్పటికే ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ నెలలో మండలంలో ఎన్ని డెలివరీలు జరిగాయని కలెక్టర్ అడగగా 35 డెలివరీలు జరిగాయని అందులో 9 ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగాయని సమాధానం ఇచ్చారు. 100% ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు జరిగేలా సిబ్బంది పనిచేయాలని. ఆ వైపుగా గ్రామంలో ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్ రెడ్డి, తహశీల్దార్ పీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కే ప్రమోద్ కుమార్, ఎస్సై జగన్,మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రవీనా, జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

## 31 డెస్క్ బెంచీలు బహూకరణ



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి,విద్యా ర్థుల ఉజ్వల భవిష్యత్తుకు దాతలు అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీ యమని గుర్రంపోడ్ మండల విద్యాధికారి (ఎంఈఓ) నోముల యాదగిరి పేర్కొ న్నారు. మంగళవారం మండలంలోని తానేదార్పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధి:గా పాల్గొన్నారు.గ్రామానికి చెందిన దాతలు మురారిశెట్టి అంజయ్య-జ్యోతి మరియు సముద్రాల రమేష్లు సుమారు ?1,35,000 విలువ గల 31 డెస్క్ బెంచీలను, 10 కుర్చీలను పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభ పరిణామన్నారు.సర్పంచ్ కంచర్లయాదమ్మ మధుసూదన్మాట్లాడుతూ.. విద్యాభివృద్ధిలో దాతల పాత్ర కీలకమని, వసతులు బాగుంటే విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. అనంతరం దాతలను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సంధ్యా రాణి, ఉప సర్పంచ్ పాల్వాయి ఏడుకొండల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. ఉషారాణి, ఉపాధ్యాయులు నాగయ్య, తులసి భవాని, సునిత, లింగమ్మ, సంపత్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు మాలె రవీందర్ రెడ్డి, కుంచకూరి శ్రీనయ్య, గాదేపాక వెంకటయ్య మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, పిసిసి చీఫ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు




మిర్యాలగూడ, మేజర్ న్యూస్:తెలంగాణరాష్ట్రముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను మాడ్గులపల్లి మండలం ధర్మపురం గ్రామపంచాయతీ కి చెందిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లయ్య మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మేకలు,గొర్రెలకు ఉచిత నటల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ కోరారు. మండల పరిధి అంకిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డి ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామానికి చెందిన గొర్రెల మేకల పెంపకదారుల జీవాలకు ఉచితంగా నటల నివారణ మందులు ఆయన వేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వలందాసు మహేష్ గౌడ్,మాజీ సర్పంచ్ సత్తయ్య,వార్డు సభ్యులు బత్తుల అనూష,పాలెం వెంకటేశం, ముద్ధం లింగస్వామి, దొడ్ల అండాలు,దండగల వెంకటేశం,బొమ్మని శ్రావణి, రాపోలు రేణుక,గొర్రెల పెంపకదారులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట డిపోకు ఎక్కువ ఎలక్ట్రికల్ బస్సులను కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. మహిళలు అన్ని సమయంలో ఆర్టీసీబస్సు సేవలను వినియోగించుకుంటున్నారని అన్నారు.కావున యాదగిరిగుట్ట డిపోకు ఎలక్ట్రికల్ బస్సులను అందజేయాలని కోరారు.తెలంగాణ తిరుపతి యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైకి వెళ్లే బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మ పథకం వర్తిచటం లేదు,దీని ద్వార నెలకు వచ్చే ఆలయ ఆదాయంలో డిపోకు ఎక్కువ కట్టవలసి వస్తుందని, కొండపైకి వెళ్లే బస్సులో మహిళలకు కూడా మహాలక్ష్మ పథకం వర్తించే లాగా చూడాలన్నారు..ప్రతి గ్రామానికి నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులను పునరుద్ధరించాలని కోరారు.గత పది ఏళ్లలో ఆర్టీసీ ధర్నాలు చేసి ఎంతో మంది చనిపోయారు..మన ప్రజాపాలన ప్రభుత్వంలో మహాలక్ష్మ పథకం ద్వారా ఆర్టీసీ లాభాల్లోకి వచ్చి పరిరక్షంచి ఆదుకున్నామన్నారు.

## ప్రజా పోరాటాలతోనే పార్టీ బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమాలు చేసి జిల్లాను ముందు బాగాన ఉంచుతామని అన్నారు. నల్గొండ జిల్లాలో సాగు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎల్బీసీకి నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రాష్ట్ర బడ్జెట్లో జిల్లా అభివృద్ధి సంక్షమం కోసం నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సిపిఎం సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు శాలువాతో సన్మానించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

అవసరం కాగా, ఇప్పటివరకు 35,000 మెట్రిక్ టన్నులు విక్రయించడం జరిగిందని ,గోదాంలో 10000 మెట్రిక్ టన్నులు నిల్వ ఉండగా, డీలర్ల వద్ద మరో 3000 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని తెలిపారు. ఎరువులకు సంబంధించి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న ఎరువుల ఆప్ పై కలెక్టర్ ఆరా తీశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్క్ ఫెడ్ అధికారి వీరస్వామి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సైదా నాయక్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## నేటి నుంచి 'నో హెల్మెట్ - నో పెట్రోల్ నిబంధన అమలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మేజర్ న్యూస్, నల్లగొండ బ్యూరో:



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా తీసుకున్న నిర్ణయం మేరకు, రేపటి నుంచి (బుధవారం) నల్గొండ జిల్లా వ్యాప్తంగా 'నో హెల్మెట్ ఉ నో పెట్రోల్ ' నిబంధనను అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నిర్ణయం ప్రకారం, జిల్లా పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి ఈ నిబంధన అమల ంపై స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహన దారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటన లు ఎక్కువగా ఉన్నాయని,ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనం నడపాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.ప్రజల సహ కారం ఉంటేనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని, అందరూ చట్టాలను గౌరవిస్తూ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను తాము కాపాడుకోవాలని జిల్లా పోలీస్ శాఖ కోరింది.

# రైతులకు యూరియా ఇబ్బందులు లేకుండా చేయాలి

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** వేములఅబశ్రీశ్రీపఅబశ్రీశ్రీల్లి మండలంలోని రైతులకు అవసరమైన యూనియన్ అందించి ఇబ్బంది లేకుండా చూడాలని బిజెపి వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో మంగళవారం మండల తహశీ ల్దార్ హేమలత, మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ లు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన రైతులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎప్పుడూ లేని విధంగా యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ గత రెండేళ్ల పాలనలో ప్రభుత్వ ముందు చూపు లేని కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు .కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సమానంగా అవసరమైన యూరియా అందిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా యూరియా పక్కదారి పడుతుందన్నారు. నూతనంగా తీసుకొచ్చిన ఆన్ లైన్ విధానం తో కౌలు రైతులు, పట్టా భూమి లేని రైతులు,నిరక్షరాసులు, మహిళా రైతులు ఎంతో ఇబ్బందులు గురవుతున్నారని ఆన్ లైన్ విధానం తో రైతులు యూరియా కోసం ప్రభుత్వ కార్యాలయంచుట్టూతిరుగుతూగోసపడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆన్ లైన్ విధానాన్నీ తొలగించి పాత పద్ధతి ప్రకారం ఎటువంటి



అక్రమాలకు చోటు లేకుండా మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాలు ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా చేయాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాజీ సత్యనారాయణ యాదవ్ పెదమాం వెంకన్న, బిజెపి వార్డు సభ్యులు పగిడిపల్లి సోమయ్య, బిజెపి సీనియర్ నాయకులు బొల్లెద్దు లవయ్య, మండల పార్టీ నాయకులు ఈట మహేష్, పెదమాం వెంకటేశ్వర్లు,ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేకర్, నిమ్మనగోటి మహేష్,సతీష్, శివ, రమేష్ ను పాల్గొన్నారు.

# 104 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** 104 ఉద్యోగుల 9 నెలల వేతనాల చెల్లింపు, రీ-డిప్లయ్మెంట్ క్రింద ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్లను సొంత జిల్లాల్లో సర్దుబాటు చేసి సమస్యలను పరిష్కరించుటకు అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ సోమవారం రాత్రి ముగ్ధం భవనంలో ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావును 104 ఉద్యోగులు సమస్యలను విన్నవించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా 104 వైద్య ఆరోగ్యశాఖలో నిబద్ధతతో సేవలందిస్తున్నామనీ తెలిపారు. 2025 సంవత్సరం నుండి ఇప్పటివరకు అనగా తొమ్మిది నెలలుగా మా వేతనాలు చెల్లించబడకపోవడంవలన తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామనీ ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో కుటుంబ పోషణ భారమై, జీవన భద్రతే ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. రీ-డిప్లయ్మెంట్ ప్రక్రియలో ఫార్మసిస్టులు మరియు ల్యాబ్ టెక్నీషియన్లను జోనల్ వైజ్‌గా కాకుండా, సొంత జిల్లాల్లోనే సర్దుబాటు చేయవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. తక్కువ వేతనాలతో ఉద్యోగం నిర్వహిస్తున్న మేము, జిల్లాలు దాటి ప్రయా ణం చేయాల్సిరావడం వలన మరింత ఆర్థికభారానికి లోనవుతున్నామన్నారు. సొంత జిల్లాల్లో సర్దుబాటు చేయడం వలన మా కుటుంబాలకు కొంత ఆర్థిక స్థిరత్వం కలుగుతుందనీ వేడుకున్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బి. యాద గిరి, సురేష్ కుమార్ , శ్రావణ్ కుమార్ ,సతీష్ కుమార్ ,మణికుమార్ లు ఉన్నారు.

# సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కణ




**పాలకీడు,మేజర్ న్యూస్ః** నిష్పక్షపాతమైన వార్తలతో సామాజిక అభివృద్ధికి దోహదపడేది సూర్య తెలుగు దినపత్రిక అని పాలకీడు ఎమ్మార్వో కమలాకర్, అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం లోసూర్య దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను మండల సూర్య రిపోర్టర్ ఇరుకు నాగరాజు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను,ప్రజాప్రతినిధుల ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సూర్య దినపత్రిక ప్రజాపక్షంగా నిలబడి, ప్రతి నిత్యం వినూత్నమైన వార్తలను వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు. నూతన సంవత్సరంలో కూడా పత్రిక మరింత ప్రజాదరణ పొందుతూ, విలువైన జర్నలిజాన్ని కొనసాగించాలని ఆకాంక్షంచారు. పాలకీడు పోలీస్ స్టేషన్లో సూర్య దినపత్రిక ని ఆవిష్కరిస్తున్న ఎస్సై ఆర్ కోటేష్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నిజాయితీతో కూడిన వార్తలతో తీసుకువస్తున్నందుకు అభినందించారు.

# క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి



**దేవరకొండ, మేజర్ న్యూస్:** గ్రామీణ యువతను క్రీడల ద్వారా సమర్థ వంతమైన నాయకత్వానికి తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో దేవరకొండ నియోజ కవర్గ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత శారీరకంగా, మానసికంగా బలపడితేనే సమాజ భవిష్యత్తు సురక్షతం గా ఉంటుందనే దృక ్థంతో ఈ టోర్న మెంట్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొ న్నారు. ఈ నెల 10, 11, 12 తేదీలలో దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు గవర్నమెంట్ హైస్కూల్ మైదానం లో నిర్వహించనున్న "నేనావత్ అభిలాష్ నా యక్ ఛాలెంజర్ ట్రోఫీ"టోర్నమెంట్‌లో దేవరకొండ నియోజకవర్గానికి చెం దిన 8 మండలాల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి కబడ్డీ జట్లు పాల్గొనను న్నాయి. అనియువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమను పెం పొందించడంలో కబడ్డీ వంటి గ్రామీణ క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందని యువ నాయకుడు నేనావత్ అభిలాష్ నాయక్ అభిప్రాయపడ్డారు. గ్రామ స్థాయిలోనే క్రీడాకారులను గుర్తించి వారికి సరైన అవకాశాలు కల్పిస్తే. జిల్లా రాష్ట్ర, జాతీ య స్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులు ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు. యువతను చెడు వ్యసనాలు, నుండి దూరం చేసి క్రీడల వైపు మళ్లించడమే తమ లక్ష్యమని, ప్రతి గ్రామంలో క్రీడా సంస్కృతి బలప డాలన్నదే తన విజన్ అని అభిలాష్ నాయక్ తెలిపారు. రాజకీయంతో పాటు సామాజిక బాధ్యతగా క్రీడా అభివృద్ధిని ముందుకు తీస్తుళ్లాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేసినట్లు వెల్లడించారు. క్రీడా రంగానికి పూర్తి మద్దతు ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు క్రీడల ద్వారా యువతకు నాయకత్వ లక్షణ ాలు అలవాడతాయని యువ నాయకత్వం క్రీడా రంగంలో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నట్లు తెలిపారు. ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. టోర్న మెంట్‌లో పాల్గొనే క్రీడాకారుల అందరికీ ప్రత్యేక డ్రెస్‌లు, అలాగే విజేత జట్లకు నగదు ప్రోత్సాహకాలు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ విషయాన్ని టోర్నమెంట్ నిర్వాహకులు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ జీ. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలియజేస్తూ, నియోజకవర్గయువత ఈ అవకా శాన్ని వినియోగించుకుని క్రీడా రంగంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మగవారం రోజున పిట్టల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వావలంబనకు ప్రాధాన్యమిస్తుందని అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# కో కన్వీనర్‌గా కొంపల్లి సూర్య



**చిట్యాల,మేజర్ న్యూస్ః**అఖిల భారత విద్యార్థి పరిషత్ స్టూడెంట్ ఫర్ డెవల ప్మెంట్ కో కన్వీనర్ గా చిట్యాల కు చెందిన కొంపెల్లి సూర్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనవరి 3,4,5 తేదీలలో శంషాబాద్ లో జరిగిన ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షులు డా. రావుల కృష్ణ నూతన కార్యవర్గంను ప్రకటించారు. ఈ కమిటీలో రాష్ట్ర స్టూడెంట్ ఫర్ డెవల ప్మెంట్ కో కన్వీనర్ గా కొంపల్లి సూర్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ప్రస్తుతం ఈయన మహత్మ గాంధీ యూనివర్సిటీ లో పీజీ చేస్తున్నారు , గతంలో ఏబీవీపీ చిట్యాల నగర కార్యదర్శిగా, మహాత్మా గాంధీ యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్గా పనిచేశారు. ఈ సందర్భంగా కొంపల్లి సూర్య మాట్లాడుతూ తన పై నమ్మకంతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం అయిన ఏబీవీపీ లో రాష్ట్ర స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కో కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డా. రావుల కృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో విద్యారంగ సమ స్యలు పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులలో జాతీయవాదం పెంచడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

# చెట్ల కొమ్మల నరికివేత

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**
విద్యుత్ తీగలకు తాకుతుంటే, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని, ప్రమాదాలను నివారించడమే బాధ్యతని గుండ్లబావి గ్రామ సర్పంచ్ నందగిరి వెంకటేష్ గౌడ్ అన్నారు.మండల పరిధి గుండ్లబావి గ్రామం లో చెట్లు, కొమ్మలు విధ్యుత్ తీగలకు అడ్డు తగలడం వల్ల విద్యుత్ షాక్‌తో మరణాలు సంభవించడం, ఆస్తులకు నష్టం వాటిల్లడం వంటి సంఘటనలు జరగకుండా గ్రామసర్పంచ్ నందగిరి వెంకటేష్ గౌడ్ చెట్ల కొమ్మలను తొలగించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామల చిరంజీవి, వార్డు సభ్యులు ఉయ్యాల రమేష్, నందగిరి యాదయ్య పల్లె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలు పంపిణీ



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**దానాలన్నింటిలోన అన్నదానం మహా గొప్పదానమని లయన్స్ ఇంటర్నేషనల్ ,లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎస్ పి టి ప్లాటినం , ఎంజెఎఫ్ లయన్ పుట్ట వెంకన్న- రేణుక అన్నారు. నల్లగొండ పట్టణం 35వ వార్డు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పుట్ట వెంకన్న- రేణుక సహకారంతో నల్లగొండ పట్టణంలోని ఎన్ జి బి కాలనీ పద్మానగర్ లో హంగర్ సర్వీస్ వీక్ కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ ,పారిశుద్ధ్యకార్మికులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఆకలితో ఉన్న వారికికడుపునిండాఅన్నం పెట్టి ఆకలి తీర్చడంలో ఎంతో సంతోషం సంతృప్తి ఉంటుందని అన్నారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పుట్ట వెంకన్న- రేణుక దంపతులు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎస్ పి టి ప్లాటినం సభ్యులు 35 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించి మరణాల సంఖ్యను తగ్గించాలి



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాలను నివారించి మరణాల సంఖ్యను తగ్గించాలని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామంలో సర్పంచ్ బర్ల వెంకన్న ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి గ్రామ ప్రజలకు యువకులకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బర్ల వెంకన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 26,వేల రోడ్డు ప్రమాదాలు 8,ఎనిమిది వేల మరణాలు సంభవిస్తుండగా ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల ద్వారా 22 మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్లో రావడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ హెల్మెట్. సీటు బెల్టు వాడాలని రోడ్డు భద్రత నిబంధనలను పాటించి ప్రతి ఒక్కరు ప్రాణాలు కాపాడుకోవాలని సాంస్కృతిక సారధి కళాకారుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జోగు సరళ . సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు. గంట బిక్షపతి. గడ్డం ఉదయ్. మాగి శంకర్. పాక ఉపేందర్. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. కుందమల్ల నాగలక్ష్మ. ములకలపల్లి మల్లమ్మ. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు అవగాహన సదస్సు



**చింతపల్లి మేజర్ న్యూస్:** జాతీయ భద్రత వారోత్సవాల 2026 సందర్భంగా గోడకొండ్ల రిజర్వాయర్ వద్ద వాహనదారులకు చింతపల్లి పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏడో తారీఖు నుండి హెల్మెట్ లేకుంటే పెట్రోల్ పంపుల్లో పెట్రోల్ పోయరు అని ఎస్సై ముత్యాల .రామ్మూర్తి అన్నారు. ప్రతి వాహనదారుడు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఎస్ఐ అన్నారు. పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు ఉన్నారు.

## నో హెల్మెట్.. నో పెట్రోల్ నిబంధన అమలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా తీసుకున్న నిర్ణయం మేరకు,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం మండల వ్యాప్తంగా నో హెల్మెట్ ఉ నో పెట్రోల్ నిబంధనను అమలు చేయనున్నట్లు మునుగోడు ఎస్సై ఇరుగు రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయం ప్రకారం, మండల పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటనలు ఎక్కువగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## ఎముకలు, కీళ్ల వైద్య శిబిరం



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** స్థానిక గాంధీ హాస్పిటల్, గ్రంధాలయం వెనక, హుజూర్ నగర్ నందు మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎముకలు మరియు కీళ్ల వ్యాధుల వైద్య శిబిరం ప్రజల విశేష స్పందన మధ్య విజయవంతంగా ముగిసింది. ఉదయం 11:00 గంటల నుండి 03:00 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో హుజూర్ నగర్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో రోగులు పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా. కే. సతీష్ కుమార్ పాల్గొని, రోగులకు క్షణ్ణంగా పరీక్షలు నిర్వహించారు. మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, మెడ మరియు భుజాల నొప్పులు, ఆర్థరైటిస్, మరియు వెన్నెముక సమస్యలతో బాధపడుతున్న వారికి తగిన వైద్య సలహాలు,శ్రీచికిత్స సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎముకల ఆరోగ్యంపై మరియు నిత్య జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డా. సతీష్ కుమార్ మాట్లాడుతూ, cప్రారంభ దశలోనే ఎముకల సమస్యలను గుర్తిస్తే శస్త్రచికిత్స లేకుండా మందులు, వ్యాయామంతో నయం చేయవచ్చు. ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యంc అని తెలిపారు.

## ఆంజనేయ స్వామికి ఆకు పూజ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారా ధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహిం చారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మైనర్లు వాహనాలు నడపటం నేరం




**హుజూర్ నగర్ టౌన్ మేజర్ న్యూస్:** మైనార్టీ తీరని బాల బాలికలు బైకులు, కార్లు తదితర వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగాస్థానికహుజూర్ నగర్ నందు మంగళవారం స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టంలో పొందుపరిచిన అంశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాల పట్ల కనీస, ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవటం, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం కూడా చట్ట ప్రకారం నేరమన్నారు. అట్టి నేరాలకు పాల్పడిన వారికి జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా విధించడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. రోడ్డు ప్రమాద మరణాల వల్ల కుటుంబాలు అగాధం లోకి నెట్టబడుతున్నాయనీ అటువంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ సమాజాన్ని జాగృతం చేయాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు తదితరుల చేత రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, నాగేష్ రాథోడ్, సైదా హుస్సేన్, ఉదారి యాదగిరి, అడవి రాముడు, శంకర్ నాయక్, కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్ రెడ్డి, పిల్లలమర్రి శ్రీనివాస్, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, హెడ్ కానిస్టేబుల్ రాములు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర పశువైద్య శిబిరం



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** పశుసంవర్ధకశాఖ,పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మాడ్గులపల్లి మండలం కుక్కడం,చింతలగూడెం గ్రామాలలో గోపాలమిత్ర పశువైద్యశిబిరంనిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరం లో 62 గేదెలకు పరీక్షంచి పలు రకాలవ్యాధులని గుర్తించిన వైద్యులు అవసరమైన వైద్యా న్ని అందించారు. గ్రామపంచా యతీలోని 40 దూడలతో పాటు గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకరికంటి ప్రసన్న రాబర్ట్ , గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఆవుల యమున వెంకన్న , ప్రాథమికసహకార గొర్రెలసంఘం అధ్యక్షుడు ఊరిబండి శ్రీనివాస్ యాదవ్, నల్లగొండ జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.జూలకంటి వెంక రెడ్డి, మండల పశువైద్యాధికారి డా.వినయ్ కుమార్ , డా. శ్రీకాంత్ రెడ్డి, డా.తులసి,జెవిఓ శ్రీలత ,గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి,గోపాలమిత్ర లు నరేందర్. సందీప్, శ్రీనివాస్ , సిబ్బంది జయమ్మ, రాకేష్, వినోద్, తోపాటుకుక్కడం,చింతలగూడెం రైతులు శ్రీకాంత్ రెడ్డి,శివ ,తది తరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణపై శిక్షణ

గరిడేపల్లి, మేజర్ న్యూస్:



కృషి విజ్ఞాన కేంద్రం,గడ్డిపల్లి లో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ రాజేంద్రనగర్, వారి ఆర్థిక సహాయంతో సేంద్రియ వ్యవసాయంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు సుస్థిర వ్యవసాయం కేంద్రం హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకళ మాట్లాడుతు రైతులు పూర్తిగా సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసే అన్ని రకాల ఆహార ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పూలతో ట ల తో పాటు మిర్చి, పసుపు వంటి సుగంధ ద్రవ్యాల పంటల సాగు చేపట్టిన వారు మా వద్ద నుంచి సేంద్రియ ధ్రువీకరణను సులభంగా పొందవచ్చు అని. ఒక్క హెక్టార్ కి 700 రూపాయల ఖర్చు అవుతుంది ప్రతి సంవత్సరంకి. సేంద్రియ పంటగా ధృవీకరణ పొందడానికి ఆహార ధాన్యాలు, కూరగాయలు, పూలు, సుగంధ ద్రవ్యాలకు రెండేళ్లు పడుతుంది. బహువార్షిక పండ్ల తోటలకు మూడేళ్లు పడుతుంది. ఈలోగా కూడా సేంద్రియ ఉత్పత్తిగానే అమ్ముకోవచ్చు. సేంద్రియ ధ్రువీకరణ సర్టిఫికెట్లను ప్రతి ఏటా రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుంది అని తెలిపారు. తదుపరి సుస్థిర వ్యవసాయం కేంద్రం హైదరాబాద్ డాక్టర్ చంద్రశేఖర్ శాస్త్రవేత్త, వివిధ రకాల పంటలో కషాయలు, ద్రావణాలు తయారీ వాడేపద్ధతులు, పంట మార్పిడి విధానం, వివరించారు. ఈ కార్యక్రమంలో ్.వి. శాస్త్రవేత్తలు డి.నరేష్, ఏ.కిరణ్ మరియు 50 మంది రైతులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల మాక్ పార్లమెంట్

## విద్యారంగంపై వాడి వేడిగా చర్చలు
## ప్రజా ప్రతినిధులుగా విద్యార్థుల అనుకరణ

**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మంగళవారం నిర్వహించినమాక్ పార్లమెంట్ ఆకటుకుంది. మోడల్ మాక్ పార్లమెంట్ నిర్వహణ విద్యార్థుల వేషధారణ, విద్యార్థుల నిర్వహణ తీరు నిజంగా పార్లమెంటు లో జరుగుతున్నట్టుగానే మీకు అంశాలపై ప్రజా ప్రతినిధుల వేషధారణలో ఉన్న విద్యార్థుల మధ్య చర్చ కొనసాగడం విశేషం. ముఖ్యంగా విద్యారంగంపై జరిగిన చర్చ ఆసక్తిగా కొనసాగింది. విద్యార్థుల మాకు పార్లమెంటును పరిశీలించిన ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులతో చట్టసభలు నిర్వహణ ద్వారా సమకాలీన సమస్యలు, చట్టాల తయారీ పట్ల, ప్రజా ప్రతినిధుల సభల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని తెలిపినారు. వివిధ పాత్రలు ప్రొటెం స్పీకర్ ,స్పీకరు, ప్రధాన మంత్రి, ప్రతిపక్ష నాయకులు, మంత్రులు, ఎంపీలు, బాడీగార్డ్స్, రికార్డ్ సిబ్బందిగా అనుకరణ విద్యార్థుల ప్రతిభకు అద్దం పట్టేలా ఉన్నది. మాక్ పార్లమెంటులో భాగంగా స్పీకర్ ఎన్నిక, ప్రశ్నోత్తరాల సమయం నిర్వహణ, బిల్లులు ప్రవేశాఎట్టడం, సమకాలీన సమస్యలపై చర్చలు, అధికార, స్వపక్షం వాదోపవాదనలు, వాడి వేడి చర్చలు, పోడియం దగ్గరికి దూసుకు రావడం, బిల్లు పేపర్లను చించి విసిరివేయడం, సభ నిర్వహణకు స్పీకర్ పడిన పాట్లు, వాస్తవ పార్లమెంట్లో లోకసభ నిర్వహణ తీరును తలపించింది. విజిటర్స్ గ్యాలరీలో కూర్చున్న





ఉపాధ్యాయులు విద్యార్థులు మాక్ పార్లమెంటు నిర్వహణ పట్ల చప్పట్లతో హర్షధ్వానాలు తెలియజేసినారు. విద్యా బిల్లు ఆమోదం పొందిన తర్వాత స్పీకరు సభను నిరవధికంగా వాయిదా వేయడంతో కార్యక్రమం ముగిసినట్లుగా ప్రకటించారు. ప్రజా ప్రతినిధులుగా అద్భుతంగా నటించిన విద్యార్థులను ఎంఈఓ సలీం షరీఫ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. లింగయ్య కార్యక్రమ నిర్వాహకులు సాంఘిక శాస్త్ర శాఖ ఉపాధ్యాయులు కరుణ, కందిమల్ల రవి , బడుగుల సైదులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 29 గ్రామాల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అక్షయ గార్డెన్ లో మంగళవారం జరిగిన నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండల పరిధిలోని 29 గ్రామ ల సర్పంచులతో ఎన్నికలలో నార్కట్ పల్లి మండలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ సర్పంచ్ లా ఫోరం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో ఉన్న 29 గ్రామాల సర్పంచ్ల అభివృద్ధికై తోడ్పడతా నాని, ఏ ఇతర పార్టీలతో గెలిచిన సర్పంచులతో పక్షపాతం పాటించకుండా సమన్వయంతో పనిచేస్తానని, అలాగే నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా గెలిపించిన నన్ను మనస్ఫూర్తిగా ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పని చేస్తానని, మనస్ఫూర్తిగా దైవసాక్షగా ప్రమాణం చేస్తున్నానని అక్షయ గార్డెన్లో జరిగిన సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ప్రమాణం చేశారు. సర్పంచులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సర్పంచులు, కొంపెల్లి సైదులు, దొండ రమేష్, చిరుమర్తి ధర్మయ్య, వెంకట గోపాల్ రెడ్డి, మహేష్, జక్కలి,పరమేష్ యాదవ్, బండ నర్సిరెడ్డి, స్వామి, మచ్చ ముత్యాలు, ఎల్లందుల కిట్టు, మెరుగు సత్తయ్య, సట్టు సత్తయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పాల్గొన్నారు.

## సహజసిద్ధ పద్ధతులతో భూసారం పెరుగుతుంది



**కోదాడ, మేజర్ న్యూస్:** సహజ సిద్ధ పద్ధతులతో భూసారంపెరుగుతుందని వ్యవసాయ సామాజిక కార్యకర్త, కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య తెలిపారు. స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం కోదాడ మండలం భీక్యతండా, రామలక్ష్మ పురం, ఎర్రవరం, గణపవరం, తొగర్రాయి, గుడిబండ గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణం మార్పులు చోటు చేసుకోవడం తో వరిలో పలు రకాల పురుగులు, తెగుళ్లు ఆశిస్తున్నాయన్నారు. వాటి నివారణకు రసాయన పురుగు మందులు వాడకుండా మనకు అందుబాటులో ఉన్న వేప ఆకులతో నీమస్త్రం, తూటికాడ, ఆవు, మూత్రం పేడ ద్రావణం, కాషాయలు వాడి సమర్థవంతంగా నివారించవచన్నారు. అలాగే నేల సారం పెరగాలంటే జీవామృతం వాడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అమరగాని లక్ష్మయ్య, కొండా దనమూర్తి, వట్టికూటి గురవయ్య, గూడెపు నాగేశ్వరావు, రాపోలు సాయన్న, కంపెసాటి సతీష్, అమరగాని పెద్దులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు బీజేపీ నేతలు సన్మానం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి కొయ్యలగూడెం గ్రామపంచాయతీ పల్లె సమరంలో భాజపా విజయం సాధించి గ్రామ సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టిన కైరంకొండ స్వప్న-అశోక్ లను ఎల్లంబావి గ్రామ భాజపా నాయకులు కలిసి సన్మానం చేశారు.కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు కొంగరి వేణు కుమార్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కంది లక్ష్మరెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్నాల యుగంధర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యుడు కంది మల్లారెడ్డి, గుర్రం లింగారెడ్డి కంకల గణేష్, కుంట్ల వెంకట్ రెడ్డి, జెల్లా శోభన్, పొట్టబట్టిని యాదగిరి, బూత్ అధ్యక్షుడు నామని నరేష్, పిల్లలమరి శ్రీనివాస్, కొయ్యడ వేణు, కర్నాటి విష్ణు, ఏలే మురళి, కంకల నరేష్ , కంకల మహేష్, గుర్రం రామకృష్ణ పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కర్నాటి సుధారాణి నియామకం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన కర్నాటి సుధారాణి బాలరాజు ను నియమించారు. మంగళవారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్ , పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ ,అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ అధికారుల ప్రజాబాట




**త్రిపురారం మేజర్ న్యూస్:** త్రిపురారం మండలం బొర్రాయపాలెం గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఏఈ బాలు ఆధ్వర్యంలో గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ల దగ్గర చెత్తాచెదారం తొలగించడంతోపాటు అన్ని పురవీధులకు సక్రమంగా కరెంటు అందుతుందా అనే విషయాన్ని స్థానికులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంగా గ్రామాల్లో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించి మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేస్తున్నామన్నారు. విద్యుత్ అంతరాయాలు కలిగిన ఎడల కార్యాలయానికి సమాచారం అందించాలని స్థానికులు కోరారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయినబొయిన పుల్లయ్య, ఉప సర్పంచ్ కలకొండ శేఖర్, కత్తి వెంకటేశ్వర్లు విద్యుత్ సిబ్బంది వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుర్రపుడెక్క ఆకు,కంప చెట్లు తొలగింపు పనులు ప్రారంభం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని చిన్న రావులపల్లి గ్రామ శివారులో పెద్ద కాలువలో ఇరువైపులా పేరుకుపోయిన గుర్రపు డెక్కఆకు,కంప చెట్లు పెరిగి నీటి ప్రవాహం తగ్గడంతో గ్రామ రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో చిన్నరావులపల్లి సర్పంచ్ కొమిరే శ్రీకాంత్ సహకారంతో ఏర్పాటుచేసిన జెసిబి ద్వారా కాల్వ ఇరువైపుల చెట్లను గుర్రపు డెక్క ఆకుల తొలగింపు పనుల ప్రారంభానికి ముఖ్య అతిథులుగామాజీ ఎంపీపీ ఎరుకలి సుధాకర్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు అందే విధంగా గుర్రపు డెక్క ఆకుల తొలగింపు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,నాయకులు పిట్టల అశోక్.గ్రామ శాఖ అధ్యక్షులు బెజవాడ సతీష్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కైరవకొండ ప్రభాకర్,మాజీ ఉపసర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి.బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్. అబెపుహనుమంతు,ఉడకల శివ,సారాజి యాదగిరి తోకల శ్రీనివాస్,మద్దూరి నర్సింగరావు, బక్కన్న చంద్రయ్య,వార్డు సభ్యులు మద్దూరి కృష్ణమ్మ,నరేష్,జంగమ్మ ఇంద్రమ్మ, గోదా వెంకటేష్, బెజ్జ శివకుమార్, ఉప్పలమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి పరిశీలన



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ మండలంలోని మైనంపల్లి, మడమడక గ్రామాలలో ప్రభుత్వ శీ ఏర్పాటు చేయనున్న చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ఆయా గ్రామాలలో ప్రభుత్వ భూములు పరిశీలించారు ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు దేవరకొండ ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన వసతులు, భూమి లభ్యత పై చర్చించారు ఈ కార్యక్రమంలో జిపిఓ శంకర్, సర్పంచ్ లు హరికృష్ణ, అనూష, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పంప్ ఆపరేటర్‌ను తొలగించడం పట్ల నిరసన

**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** మాడ్గులపల్లి మండలంలోని కల్వలపాలెం గ్రామ పంచాయతీలో గత 30 ఏళ్లుగా ఎంపీడబ్ల్యు వర్కర్ గా పనిచేస్తున్న దాసరి నర్సయ్య ను ఎలాంటి కారణం లేకుండా గత 14 నెలలుగా జీతం ఇవ్వకుండా నూతనంగా ఏర్పడిన పాలకవర్గం సర్పంచ్ విధుల నుంచి తొలగిస్తున్నట్లు రాజకీయ కోణంలో తీర్మానం చేయడం సమంజసం కాదని గ్రామస్తులు ప్రశ్నించారు. అందుకు నిరసనగా మంగళవారం గ్రామస్తులు, దాసరి నర్సయ్య కుటుంబ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ స్తులుమాట్లాడుతూ గ్రామంలో గత 30 ఏళ్లుగా పంపు ఆపరేటర్ గా పని చేస్తున్న వ్యక్తిని రాజకీయ దురుద్దేశంతో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం తొలగించి కార్మికుని కుటుంబానికి తీరని అన్యాయం చేయడం సమంజసం కాదన్నారు. దాసరినరసయ్యను తిరిగియథావిధిగా విధులలోకితీసుకోవాలని గ్రామస్తులు కోరారు.ఈకార్యక్రమం లోమాజీఎంపీటీసీ పోకలశ్రీవిద్యరాజు ,మాజీ సర్పంచ్ గడ్డమీది సైదులు, గ్రామపంచాయతీ వార్డు



సభ్యులు కేసానీ పూర్ణయ్య, పొనుగోటి ,అరుణ నాంపల్లి సరిత ,చిట్యాల విమలమ్మ తోపాటు నాంపల్లి జగన్ , కేసాని రంగారావు,చింతకాయల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుజూర్ నగర్‌కు మంత్రులు





**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** నేడు నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రెవిన్యూ,గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కార్యాలయ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను, నూతన ఐటిఐ, ఏటీసీ, ప్రభుత్వ డిగ్రీ,జూనియర్ కళాశాలల, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్,షాపింగ్ కాంప్లెక్స్, నీటిపారుదలశాఖ నూతన భవన నిర్మాణ పనులను మంత్రులు పరిశీలించనున్నారు.అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి వైద్యసేవలను రోగులను అడిగి తెలుసు కోనున్నారు.అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమై నియోజకవర్గ పరిస్థితులపై చర్చించనున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులను విడుదల చేయాలి

సంస్థాన్ నారాయణపురం. మేజర్ న్యూస్ :



సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఫైనల్ బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ గ్రామ సర్పంచ్ మన్నే శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ వి. హనుమంతరావుకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలగా ఎంపికైనప్పటికీ భవనం శిథిలావస్థలో ఉండటం దురదృష్టకరమని, తక్షణమే నూతన భవనం లేదా మరమ్మతులు పనులు చేపట్టాలని, చదువు బోధించడానికి అదనపు ఉపాధ్యాయుడు అవసరం పాఠశాలకు ఉందని కలెక్టర్ కు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సువర్ణ, గ్రామపంచాయతీ జిపిఓ బాలరాజు, ఉపసర్పంచ్ గాదె సైదులు, వార్డ్ మెంబర్లు సంపంగి సత్తమ్మ, వీరమల్ల కార్తీక్, టంగుటూరి పద్మ, ఉడుగు నాగరాజు, సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ను తప్పనిసరిగా వాడాలి



**చిట్యాల, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులు తమ ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం కిరణ్ కుమార్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని వివిధ పాఠశాలల్లో రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలలో అత్యధికంగా తలకు దెబ్బ తాకడం ద్వారానే మరణిస్తున్నారని, హెల్మెట్ పెట్టుకుని ప్రయాణిస్తే మరణాల సంఖ్య తగ్గుతుందన్నారు. కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకుంటే ఎయిర్ బ్యాగుల వల్ల ఉపయోగం అన్నారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాల్ని పాటించాలని సూచించారు. విద్యార్థులంతా తమ కుటుంబ పెద్దలకు రోడ్డు భద్రత గురించి వివరించాలని కిరణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు నమ్ముల ఆనందకుమార్, ఎన్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా పాటించాలి జూనియర్ సివిల్ జడ్జ్ భవ్య



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలోని బిల్లింగ్ గ్రామర్ హైస్కూల్లో జరిగిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి భవ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో చదువుపై దృష్టి పెట్టాలని, ఇతర వాహనాల ను చూడాలని ఆలోచన చేయవద్దని పొరపాటున డ్రైవింగ్ చేసి ప్రమాదానికి గురైతే కుటుంబానికి దూరమవుతారని ఉపాధ్యాయులు విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ వార అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య పాఠశాల ప్రిన్సిపల్ బెజ్జంకి జగన్ మోహన్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ పిఎస్ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయ్యకు నివాళులు

**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ పరిధిలోని మొర్సుగూడెంలో మంగళవారం బొడిగ చంద్రయ్య అనారోగ్యముతో మరణించగా ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ కుటుంబ సభ్యులను కలిసి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు. ఆయన వెంట ఉప సర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులు వలిగొండ కవిత సత్యనారాయణ తదితరులు ఉన్నారు .

## మిట్స్ క్యాంపస్‌లో ప్లేస్ మెంట్స్



**చిలుకూరు మేజర్ న్యూస్:** ఫ్యూచర్ ఫ్లెక్స్ ఎల్ ఎల్ సి కంపెనీ మెగా ప్లేస్మెంట్ మంగళవారం మండల పరిధిలోని మిట్స్ కాలేజీలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ హైదరాబాదు నుండి వచ్చిన ఎల్ ఎల్ సి కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ చంద్రిక వల్లి, కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి, క్యాంపస్ ప్లేస్ మెంట్ కు ఎంపిక చేశారు. క్యాంపస్ ప్లేస్మెంట్ కు సుమారుగా 250 మంది విద్యార్థులు పాల్గొనగా, 112 మంది విద్యార్థులు మెగా ప్లేస్మెంట్ కు ఎంపికైనట్లు కంపెనీ ప్రతినిధులు తెలి పారు. మిట్స్ క్యాంపస్ ప్లేస్మెంట్లో ఎంపికైన విద్యార్థులను, సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతి రెడ్డి, వైస్ చైర్మన్ మధిర గౌతమ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్ నరసింహారెడ్డి,టి పీ ఓ సాయి భార్గవ్, వివిధ విభాగాల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

## రక్తదానం ఇతరులకు ప్రాణదానం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఇతరుల ప్రాణాలు కాపాడాలని మాల్ భారతి జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సుదినమోని .హనుమంతు అన్నారు. ఈరోజు మంగళవారం హైదరాబాద్ ఎస్ఎల్ఎంఎస్ హాస్పిటల్ అండ్ బ్లడ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో సుమారు 60 మందికి రక్త పరీక్షలు నిర్వహించి వారి నుంచి సుమారు 60 ప్యాట్ల యూనిట్ రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కడారి. ఆంజనేయులు, డైరెక్టర్ ధనలక్ష్మ ,కళాశాల సిబ్బంది , హైదరాబాద్ నాగోల్ .ఎస్ఎల్ఎంఎస్. హాస్పిటల్ అండ్ బ్లడ్ సెంటర్ సిబ్బంది తదితరులు ఉన్నారు. రక్తదానం శిబిరంలో పాల్గొన్న వారికి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సర్టిఫిట్స్ అందజేశారు. మొదటిసారి కాలేజీకి వచ్చిన గోడకొండ్ల సర్పంచ్ కాశగోని .వెంకటయ్య కు స్వాగతం పలికి ,శాలువాతో కాలేజ్ సిబ్బంది సన్మానం చేశారు.

## నీటి లీకేజీ పైపుల మరమ్మత్తులు

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి పెద్దకొండూరు గ్రామంలో పారిశుధ్య వారోఉత్సవాలలో భాగంగా గ్రామంలోని నిటీ లీకేజీ పైపులను, లీకేజీలను గుర్తించి పగిలిన, దెబ్బతిన్న పైపులను సిబ్బందితో మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గుండెబోయిన శిరీష-ఇస్తారీ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, గుండెబోయిన మల్లయ్య యాదవ్,బీర్ల లింగస్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన నీటిని అందించడమే లక్ష్యం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** గ్రామంలో ఆరోగ్యకరమైన నీటిని అందించడమే ప్రధాన లక్ష్యమని ఎల్లంబావి గ్రామ సర్పంచ్ గంజి వనజ-కృష్ణ అన్నారు.మంగళవారం మండల పరిధి ఎల్లంబావి గ్రామంలోని ఓవర్ హెడ్ నీటి ట్యాంక్ ను సిబ్బందితో నీటిలో బురద,బాక్టీరియా ఇతన మాలినలను తొలగించారు.ఇది నీటి నాణ్యతను కాపాడటానికి, వ్యాధికారక క్రిములను నివారించడానికి చాలా అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వార్డు సభ్యులు కంకాల శ్రీశైలం, భుజంగం, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పనులు పూర్తి చేయకుండానే ప్రారంభించిన కేజీబీవీ భవనాలు





## పది రోజులైనా వినియోగంలోకి రాని పాఠశాల భవనం

**మిర్యాలగూడ(మాడ్గులపల్లి) మేజర్ న్యూస్:** పనులు పూర్తి చేయకుండానే అరకొర వసతులతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల కళాశాల తో పాటు విద్యార్థుల వసతి గృహాన్ని పది రోజుల క్రితం ఆర్భాటంగా ప్రారంభించారు. కేజీబీవీ పాఠశాల కళాశాల విద్యార్థుల వసతి గృహాన్ని ప్రారంభించి పది రోజులు గడిచినప్పటికీ నేటి వరకు మిర్యాలగూడలో ఉన్నటువంటి పాఠశాలను, విద్యార్థులను ఇక్కడికి తరలించకపోవడం విశేషం. నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండల కేంద్రంలో సుమారు 70 లక్షల వ్యయంతో నిర్మించిన కస్తూర్బాగాంధీ పాఠశాల కళాశాల ను పది రోజుల క్రితం రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి కేజీబీవీ పాఠశాల కళాశాల తో పాటు విద్యార్థులు వసతి గృహాన్ని ప్రారంభించారు. నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయవలసిన పనులు కాకముందే అరకొర వసతుల తో పాఠశాల,కళాశాలను స్థానిక అధికారులు బిల్డింగ్స్ నిర్మాణ కాంట్రాక్టర్లు కలిసి పూర్తి చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి లను నమ్మ బలికి తప్పుదోవ పట్టించి హడావిడిగా ప్రారంభోత్సవం చేయించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కేజీబీవీ పాఠశాల లోపల ఫ్లోరింగ్ తో పాటు బయట మెట్ల పనులు పూర్తికాకముందే అసంపూర్తిగా ఉన్నటువంటి పనులపై కార్పెట్లు పెట్టి మంత్రి ,కలెక్టర్ లతో ప్రారంభోత్సవం చేయించారని పలువురు ఆరోపిస్తున్నారు. దీనితోపాటు పారిశుద్ధ్య పనులకు వినియోగించే సెప్టిక్ ట్యాంక్ ఇతర పనులు ఇప్పటికీ పూర్తి కాకపోగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మిర్యాలగూడ మండల పరిధిలోని శ్రీనివాస నగర్ నుంచి వెంటనే నూతన భవనంలో కి మార్చాలని వేదిక సాక్షిగా మంత్రి కలెక్టర్ ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు కేజీబీవీ పాఠశాలను కానీ విద్యార్థులను కానీ ఇక్కడికి తరలించకపోవడం విశేషం. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన నూతన పాఠశాల భవనంలో పనులు పూర్తి చేసినట్లయితే ఎందుకు పాఠశాలను ఇక్కడకు తరలించడం లేదని కేజీబీవీ పాఠశాలలో విద్యనిభ్యసిస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులు మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల కళాశాల విద్యార్థుల వసతి గృహం భవనాలు పరిసరాలను పరిశీలించి వెంటనే కేజీబీవీ పాఠశాలను తరలించాలని కోరుతున్నారు.

## ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సొసైటీ సీఈఓపై చర్యలు తీసుకోవాలి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని పెంచికలదిన్నె గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న గుండు వెంకన్న సిబ్బంది ఇద్దరు ఉండగానే తాళాలు వేసి బయట ఉంచి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వెంటనే అతనిపై చర్య తీసుకోవాలని స్టాఫ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నాన జింకల భాస్కర్ కోరారు సీఈఓ వెంకన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ ఆఫీస్ రూములకు తాళాలు వేసుకొని ఇస్తారాజ్యంగావెళ్తున్నాడు ఎప్పుడు వచ్చేది ఎప్పుడు పోయేది తెలవకుండా చేస్తున్నాడని తాళాలు ఎందుకు వేస్తూ అని జింకల భాస్కర్ అడగ నా ఇష్టం నా ఊరు నా సొసైటీ నేను అంతే చేస్తా నువ్వేం చేస్తావు అంటూ సమాధానం ఇస్తున్నాడు ఇట్టి విషయంపై అధికారులు చొరవ తీసుకొని సీఈఓపై ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకోవాలని భాస్కర్ కోరారు.

## ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్న సర్పంచ్



**తుంగతుర్తి, మేజర్ న్యూస్ః** ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి తొలగింప చేస్తున్నారు. తూర్పు ఎర్రగుంట సంగం రోడ్డు వైపు గల రాజన్న దేవాలయం వరకు రోడ్డు వెంబడి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కంప చెట్లను తన సొంత నిధులతో మూడు జెసిబిలను ఉపయోగించి తొలగించే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రకారంగా ఒకదాని తర్వాత ఒకటి అన్నింటిని పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాల సరిత, వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు, మున్నూరు పోతరాజు, నీలం శ్రీను, ఇరుగు లావణ్య, బల్లెం ప్రవీణ్ మరియు ఇరుగు శ్రావణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి



**తుర్కపల్లి మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం చొక్లా తండా, రాంపూర్ తండా గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలకు గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచులు భూక్య రాజారాం నాయక్, గుగులోతు బద్దు నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్రెల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయడం ద్వారా జీవాల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. దీనివల్ల గొర్రెలు ఆరోగ్యవంతంగా ఉండడంతో పాటు వాటి పెరుగుదల మెరుగవుతుందని అన్నారు. సంవత్సరానికి కనీసం మూడుసార్లు నట్టల నివారణ మందులను జీవులకు త్రాగించడం వలన బలంగా తయారవుతాయని ,తద్వారా గొర్రెల పెంపకం దారులకు ఆర్థికంగా మంచి లాభాలు అందుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు సుమన్, కిషన్ ,పశువైద్య సిబ్బంది రాఘవేంద్ర, శంషొద్దీన్, పెండెం ప్రవీణ్, గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు

## మైనారిటీ గురుకుల కళాశాలలో బోరు వేయించిన సర్పంచ్



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** పిట్టలగూడెం గ్రామంలో మంగళవారం రోజున మైనారిటీ గురుకుల కళాశాలలో ఎమ్మెల్యే నిధులతో బోరు వేయటం జరిగినది. బోరు కూడా పడింది.. ఈ కార్యక్రమం మన గ్రామ సర్పంచ్ సూదిని సునీత గారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి గారు ఉప సర్పంచ్ మరపాక అంబేద్కర్ వార్డ్ మెంబర్స్ పాలడుగు పవన్, పాలడుగు సైదమ్మ శేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరి రెడ్డి యాదగిరి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరెడ్డి నరేందర్ రెడ్డి, పులకరం యాదగిరి, బొల్లం సత్యనారాయణ, పోలే దుర్గాప్రసాద్, బొల్లం కృష్ణ, కొప్పోజూ శంకరాచారి, కట్ట చిరంజీవి, బొల్లం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## లెవీ త్వరగా పూర్తి చేయడంలో నల్గొండ జిల్లాను అగ్రగామిగా నిలపాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** లెవీనీ త్వరగా పూర్తి చేయడం లో నల్గొండ జిల్లాను అగ్రగామిగా నిలపాలనీ పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ కోరారు.మంగళవారం మునుగోడు మండల కేంద్రంలోని మిల్లులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేవినీ పూర్తి చేయడంలో మిల్లర్లు కీలక పాత్ర అని బాధ్యతతో ,ఆ దిశగా యుద్ధ ప్రాతిపదికన లేవీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా వడ్ల సేకరణ,మిల్లింగ్, లేవీ త్వరగా పూర్తి చేయడం లో అగ్రగామిగా ఉంటూ వస్తోందని ఈ ప్రతిష్ట ఇలాగే కొనసాగాలని ,ఆ మేరకు మిల్లర్లు అప్రమత్తంగా ఉండాల్సి అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

## పిచ్చి మొక్కలను తొలగించిన యువత



**మునగాల, మేజర్ న్యూస్ః** మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో కొక్కిరేణి యువ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ దేవాలయ ఆవరణలో ఉన్నటువంటి చెత్తను తొలగించి మంగళవారం శ్రమదానం చేశారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొని వారిని అభినందించారు ఇదే విధంగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వివిధ గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొని వారి వంతు కృషి చేయవలసిందిగా కోరారు.

## పుస్తక పఠనముతో సామాజిక విలువలు - రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పుస్తక పఠనంతో విద్యార్థులలో సామాజిక విలువలు పెంపొందుతాయని ప్రముఖ రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం పుర పరిధి లింగోజిగూడెం జెడ్పి ఉన్నత పాఠశాల గ్రంథాలయం కు తానే స్వయంగా రాసిన బంతిపూలు బహుమతి మొలకలు మామిళ్ళ వంటి పిల్లల కథల పుస్తకంలో పాటు ఊగుతున్న ఉయ్యాల బాలగేయాల పుస్తకాలను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కథల పుస్తకాల పఠించడం వల్ల విద్యార్థులలో మేధాశక్తి, నైతిక విలువలు సమయస్ఫూర్తి సృజనాత్మకత భావాలు ఏర్పడతాయని తెలిపారు. పుస్తక పఠనం తో విద్యార్థులలో సామాజిక విలువలు, మానసిక వికాసం చేకూరు తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయుడు కూరెళ్ళ శ్రీనివాస్, అధ్యాపక బృందం మాధవరెడ్డి, రమేష్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# చీకటిమామిడి నుంచి దుబాయ్ వరకూ మోగిన సంగీత స్వరం

## సోషల్ మీడియాలో షేక్ చేస్తున్న ఫ్లైట్ ఎక్కిపోదమే దుబాయ్ దేశం పాట
## యువ మ్యూజిక్ డైరెక్టర్ గా జీడిమడ్ల శ్రీకాంత్
## హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు




**మునుగోడు,మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతంలో పుట్టిన ప్రతిభకు సరైన అవకాశాలు లభిస్తే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించవచ్చని నిరూపించాడు మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన యువకుడు శ్రీకాంత్. చీకటిమామిడి గ్రామానికి చెందిన జీడిమడ్ల యాదయ్య ఇందిరమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ,పెద్ద కుమారుడైన జీడీమడ్ల శ్రీకాంత్ యువ మ్యూజిక్ డైరెక్టర్ గా తన సంగీతంతో ఇప్పుడు లక్షలాది మంది హృదయాలను దోచుకున్నాడు.ఇటీవల విడుదలైన ఫ్లైట్ ఎక్కిపోదమే దుబాయ్ దేశం పాట సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే ఈ పాటకు రెండు మిలియన్లకు పైగా వ్యూస్ రావడం విశేషం. విదేశాలకు వెళ్లే యువత భావోద్వేగాలను, ఆశలను ప్రతిబింబించేలా రూపొందిన ఈ పాటకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.చిన్ననాటి నుంచే సంగీతంపై మక్కువ పెంచుకున్న శ్రీకాంత్, ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా కేవలం తన ప్రతిభ, పట్టుదలతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ముందుకు సాగాడు. గత ఆరు సంవత్సరాలుగా స్టూడియో రంగంలో నిరంతర కృషి చేస్తూ తనదైన శైలిని ఏర్పరచుకున్నాడు. కొత్తదనం, ట్రెండీ బీట్‌లు, హృదయానికి హత్తుకునే మ్యూజిక్ ఆయన ప్రత్యేకతగా నిలుస్తున్నాయి.సాధారణ గ్రామం నుంచి ప్రారంభమైన ఈ ప్రయాణం, నేడు యూట్యూబ్, సోషల్ మీడియా వేదికలపై పెద్ద విజయంగా మారడం తో రాజకీయ నాయకులు ,యువతి యువకులు ఆకర్షితులవుతున్నారు. యువతతో పాటు సంగీత ప్రేమికుల నుంచి కూడా ప్రశంసలు అందుకుంటున్న శ్రీకాంత్, భవిష్యత్తులో మరిన్ని వినూత్నమైన పాటలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామానికి గర్వకారణంగా మారిన ఈ యువ ప్రతిభ, రాబోయే రోజుల్లో తెలుగు సంగీత ప్రపంచంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# ఎంజీఎన్ఆర్ఈజీపి పేరు మార్పుకు వ్యతిరేకంగా నిరసన



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిపి పేరును మార్చడం పేదలు, కూలీల హక్కులకు విరుద్ధమని కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగామంగళవారం వెలిదండ బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్‌సీపీఎంసీపీఐ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మలిదశ ఉద్యమ కారుల జెఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఉపసర్పంచ్ యానాల సోమయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ ఆదూరి కోటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు.నిరసన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిష్టి బొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉపాధి హామీ పథకం కోట్లాది గ్రామీణ పేద కుటుంబాలకు జీవనాధారమని, మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రను చెరిపివేయడమేనని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నగాని సాంబయ్య, చెన్నగాని రాములు, ఎలుగురి నర్సింహారావు, గ్రామ ఉపాధ్యక్షుడు జంగం కోటేశ్వరావు, కేశగాని జానకిరాములు,వార్డు సభ్యులు గండు యల్లయ్య, కమల్లా శ్రీకాంత్, కామల్లా వెంకటి, ఆదూరి కార్తీక్,యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని వెంకన్న, చెన్నగాని జగన్ మోహన్, కమల్లా కిరణ్, మాశెట్టి నర్సింహారావు, బెల్లంకొండ మోహన్ రంగా, కందుల వినోద్, గండు స్వామి తదితరులు పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

## ప్రయాణంలో తప్పనిసరి హెల్మెట్ ను వాడాలి



మిర్యాలగూడ, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనదారులు తమ ప్రాణ రక్షణ కోసం ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. మండలంలోని గారకుంటపాలెం, కన్నెకల్ పాఠశాలలలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.రోడ్డుప్రమాదాలలో అత్యధికంగా తలకు దెబ్బ తాకడంద్వారానేమరణిస్తున్నారని, హెల్మెట్ పెట్టుకుని ప్రయా ణించినట్టయితే మరణాల సంఖ్య తగ్గుతుందన్నారు. కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు పెట్టుకుంటే ఎయిర్ బ్యాగుల వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాల్ని పాటించాలని సూచించారు. విద్యార్థులంతా తమ కుటుంబ పెద్దలకు రోడ్డు భద్రత గురించి వివరించాలని ఎస్ఐ కృష్ణయ్య కోరారు.

## టాయిలెట్లు, స్టోర్‌రూమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**గరిడేపల్లి మేజర్ న్యూస్**



కల్మల్ చెరువు గ్రామపంచాయతీ ఆవరణలో నూతన టాయిలెట్లు, స్టోర్‌రూమ్ నిర్మాణ పనులకు సర్పంచ్ బచ్చలకూరి శ్రీను మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాతల సహకారంతో గ్రామ అభివృద్ధికి బాట వేయడమే లక్ష్యంగా నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. బాత్రూం టాయిలెట్ల నిర్మాణానికి 9వ వార్డు సభ్యుడు ఆరె వెంకట్ రెడ్డి తల్లి లక్ష్మమ్మ స్వంత ఖర్చులతో సహకారం అందించగా, స్టోర్‌రూమ్ నిర్మాణానికి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుగూరి సత్యనారాయణ రెడ్డి నారాయణమ్మ దంపత ఎలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా దాతలను శాలువాలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాంకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మౌనిక, కందుల త్రివేణి నవీన్, అమరవరపు నాగయ్య, ఆరె వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుగూరి సత్యనారాయణ రెడ్డి, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** బీజేపీ జిల్లా నాయకులు చింతల రామకృష్ణ తండ్రి చింతల బుచ్చయ్య ఇటీవల మరణించడంతో మంగళవారము వారి కుటుంబ సభ్యులను ఎర్ర వెంకటేష్ గౌడ్ పరామర్శించినారు. వారికి బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.10000 ల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎర్ర చందు గౌడ్, నోముల సైదులు రెడ్డి, శనిగారం జగదీశ్వర్, 3 వార్డ్ మెంబర్ ఎర్రవిక్రమ్ గౌడ్, బండి గోవర్ధన్ గౌడ్,బన్నీ గౌడ్ ఉన్నారు.

## నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం చొక్లా తండా, రాంపూర్ తండా గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలకు గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచులు భూక్య రాజారాం నాయక్, గుగులోతు బద్దు నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్రెల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయడం ద్వారా జీవాల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. దీనివల్ల గొర్రెలు ఆరోగ్యవంతంగా ఉండడంతో పాటు వాటి పెరుగుదల మెరుగవుతుందని అన్నారు. .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు సుమన్, కిషన్ ,పశువైద్య సిబ్బంది రాఘవేంద్ర, శంషొద్దీన్, పెండెం ప్రవీణ్, గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ ఏర్పాటు



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని రాయరావుపేట గ్రామంలోని రెండు ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల కోసం గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ ఫుడ్ ఏర్పాటు కు మంగళవారం సరుకులు అందజేశారు. పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్న రోజులు మినహా మిగతా రోజుల్లో గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ తన సొంత నిధులతో విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రొంపి ఆనంద్, ఎర్రంబెల్లి ప్రకాష్, నాయకులు రొంపి నరసింహ్మ, బండారి కుమార్,మునిగిరిగాని నర్సింగరావు, రాపోలు రమేష్ ఎర్రబెల్లి మల్లేష్, కర్నూల కుమార్, బండారి బాలు, బండారి మహేష్ పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



హాలియా, మేజర్ న్యూస్: నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మండల పరిధిలోని చింతగూడెం గ్రామంలో నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ను మంగళవారం నాడు చింతగూడెం గ్రామ సర్పంచ్ తగుళ్ల అంజయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు, సర్పంచ్ తగుళ్ల అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తుంది పత్రికా రంగమే అని అన్నారు, ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారులకు తీసుకు వెళ్లడంలో సూర్య దినపత్రిక ముందుంది అన్నారు. కార్యక్రమంలో సింగం కిరణ్ కుమార్, కదిరే కొండలు, పిల్లి నామ ప్రవీణ్ కుమార్రమేష్, కూరాకుల రాజు, కూరాకుల శ్రీను, నామ ప్రవీణ్ కుమార్, జాల సైదులు, కదిరి శ్రీను పాల్గొన్నారు.